భవిత


**డా॥ ఈడుపుగంటి పద్మజారాణి**

ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.

జ్యోతిష్య వాస్తు పండితురాలు

శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814

www.padmajaastro.com




# వసంత లక్ష్మికి స్వాగత సత్కారమే

# ఉగాది





ఈ పండుగలు మన హైందవ సంస్కృతికి చిహ్నాలు. ఇందులో ముఖ్యమైనది ఉగాది. ప్రకృతితో ముడిపడిన ఈ పండుగ ప్రతి జీవికి చైతన్యంతో కూడిన ఆనందాన్నిస్తుంది.

కొత్త వెలుగు, కొత్త తేజం, కొత్త భారం.. న వ నవోన్మేష ఆలోచనల కోసం ప్రతివారు ఆరాటపడుతుంటారు. నిన్నటితో పాత భావన ముగిసింది. కొత్త మార్పుల్ని నూతన మోదాల్నీ తెస్తుంది ఉగాది. ప్రతి మానవుడు మార్పు కోసం ఎదురు చూస్తుంటారు. ఆ మార్పు కలిగిన సమయమే ఉగాది అవుతుంది.

ఉగ+ఆది = ఉగాది అనీ, ఉగస్య ఆది ఉగాది అని వ్యుత్పత్త్యార్థాలు చెబుతుంటారు పండిత లోకం. ఉగము అనగా జన్మ, ఆయుష్మ అని అర్థాలు కలవు. అంటే ప్రపంచం యొక్క జన్మ ఆయుష్షులకు మొదటి రోజు కనుక 'ఉగాది' అయింది. ఉగాది అను తెలుగు పదానికి సంస్కృత రూపమే 'యుగాది'. యుగ+ఆది = యుగాది. ప్రారంభమైన సమయము. నూతన వధూవరులు వివాహమైన క్షణం నుండి నూత న జీవితం ప్రారంభిస్తారు. దీనికి చిహ్నం బం డికాడిని పెండ్లి కూతురుపై నుంచి దానికున్న రంధ్రాల ద్వారా వరుసతో మంత్రజలాన్ని అభిషేకిస్తారు. యుగము అనగా బండికాడి అని, జంట అని అర్థాలు కూడా ఉన్నాయి.

ఉగాది రోజునే సృష్టి ప్రారంభమైందని వేదాలు - పురాణాలు చెబుతాయి. నాలుగు యు గాల్లో చివరిదైన కలియుగాన్ని సృష్టించేటపుడు పరమాత్మ తన సృష్టిలో ఈ యుగంలో అంద రూ వీలైనంత సుఖశాంతులతో ఉండాలని భావించి ఏ యుగాది సృష్టికీ తీసుకోనంతటి జాగ్రత్తలని ఈ యుగాది సృష్టి విషయంలో తీసుకున్నారు. అందుకే సంవత్సరాలు అరవై - మొదటిదైన ప్రభవ సంవత్సరం... ఆ సం వత్సరంలో కూడా మొదటిదైన ఉత్తరాయణం... ఆ ఉత్తరాయణంలో కూడా కన్పించే వసంత, గ్రీష్మ, వర్ష రుతువులవలె.. మొదటిదైన వసంతం. ఆ వసంతంలో కూడా చైత్ర, వైశాఖలనే 2 మాసాలలో మొదటిదైన చైత్ర మాసం. ఆ చైత్రంలో కూడా శుక్ల, కృష్ణ పక్షాలలో మొదటిదైన 'శుక్ల' పక్షం. ఆ శుక్ల పక్షంలో కూడా కనిపించే 15 తిథుల్లో మొదటిదైన 'పాడ్యమి'నాడు.. ఆ పాడ్యమి నాడు కూ డా పగలు, రాత్రి అనే విభజన. మొదటిదైన పగటిపూట.. ఆ పగల్లో కూడా ఉండే 15 ముహూర్తాలలో మొదటిదైన బ్రహ్మీ ముహూర్తంలో సృష్టి, స్థితి, లయఎలనే మాటలోనూ మొదటిదైన 'సృష్టి' అనే కార్యాన్ని బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులనే ముగ్గురిలోనూ మొదటివాడైన బ్రహ్మ చేపట్టాడు. అంటే ఏమిటి? సంవత్సరం, ఆయనం, రుతువు, మాసం, పక్షం, తిథి, కాలం, ముహూర్తం.. ఇలా అన్నింటా మొదటితనమే గోచరించేలా శ్రద్ధ తీసుకుని ఆ రోజున కలియుగాన్ని సృష్టించాడు.

జ్యోతిశ్శాస్త్రం ప్రకారం ఆత్మశక్తికీ సంఘటనాత్మకతకు కారకుడు 'సూర్యుడు'. మనస్సు కారకుడు చంద్రుడు. చంద్రుని వృద్ధి, క్షయాదులు సముద్రపు ఆటుపోటులపై చూపించే ప్రభావంలాగే మానవ శరీరంలోని నీటిపై, తన ప్రభావం చూపడం వల్ల రక్తపీడనం, దాని ద్వా రా మనస్సులోని ఆలోచనల మీద తన ప్రభావాన్ని చూపిస్తాడు. అందుకే వెన్నెల ఆహ్లాదా న్ని, ఆమావాశ్య భయాన్ని కలుగచేస్తాయి. మనస్సును నిశ్చలంగా, ఏకాగ్రంగా ఉంచడం వల్ల సాధించే ఫలాలు ప్రతిపత్తిని మనం ఇవ్వడం వల్ల చంద్రుని వృద్ధి క్షీణాదులను జా గ్రత్తగా గమనించి చంద్రమానాన్ని అనుసరిస్తున్నారు. ఇలా చాంద్రమానంలోని ప్రతి మాసానికీ, ఆయా మాసాల్లోని పూర్ణమి నాటి నక్ష త్రం ఆధారంగా పేర్లు పెట్టారు. పౌర్ణమి నాడు చిత్తా నక్షత్రంలో అయితే చైత్రం, విశాఖ నక్ష త్రం వైశాఖం.. జేష్ట నక్షత్రం ఆధారంగా జే ష్టం. ఈ క్రమంలో ఉంటాయి. చాంద్రమానాన్ని ఉపయోగించి మాసాలలో మొదటిదైన చైత్రం, మొదటి శుక్లమైన శుక్ల, మొదటి రోజైన పాడ్యమినాడు ఉగాది పండుగ మనం జరుపుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం.

ప్రకృతికి మానవునికి గల అవినాభావ సంబంధం విడదీయరానిది. ప్రవాహ సదృశంగా సాగిపోయే కాలానికి అది ఏనాటిదో, అంతమెప్పుడో అంతుపట్టదు. అయితే అనంతమైన కా లపరిమితిని తెలుసుకోవడానికి సం వత్సరం ఉపయోగపడుతుంది. ఈ వి ధంగా పేర్చిన సంవత్సరం మొదటి రోజు 'యుగాది' శబ్దం కాలక్రమంలో 'ఉగాది'గా మార్పు చెందింది. రుతువులు ఇందులో నివసిస్తాయి కాబట్టి సంవత్సరం లేదా వత్సరం అని పేరు. అదే విధంగా రుతువులు విడుచునది అనే అర్థంలో పయనం, సమా అనే శబ్దాలు కనిపిస్తాయి. ఇటువంటి రుతువులతో కూడిన సంవత్సర తొలి దినమే యుగాది. ఈ సంవత్సరానికి ఉన్న ఆరు రుతువులలో 'వసంతం' మొదటిదానిగా విభజించడం జరిగింది. వేదకాలం లో మధు, మాధవ, శుక్ర, శని, నభ మొదలైన మాసనామాలున్నట్లు తెలుస్తున్నది. మధుశ్చ మాధవశ్చ వాసంతికావృత్ అనే యజుర్వేద